అవకతవకలపై విచారణ చేయాలి

- సకాలంలో రుణాలు చెల్లిస్తే పావలా వడ్డీ వర్తింపు
- అందుబాటులో విత్తనాలు, ఎరువులు
- పలు సొసైటీల్లో సభ్యుల తీర్మానం


మద్నూర్‌లో మాట్లాడుతున్న చైర్మన్ శ్రీనుపటేల్


మాట్లాడుతున్న మల్లూరు సొసైటీ చైర్మన్ ఒంటరి కళ్యాణి

పిట్లం: చిన్నకొడప్‌గల్ సహకార సంఘంలో గతంలో జరిగిన అవకతవకలపై విచారణ చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. సహకార సంఘంలో శుక్రవారం చైర్మన్ నారాయణరెడ్డి అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గతంలో పని చేసిన కార్యదర్శి అనేక అవతకతలకు పాల్పడ్డాడని ఆయనపై సహకార చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఐదేళ్ల కిందట తీర్మానం చేసినా ఎవరు పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. కార్యదర్శి హన్మండ్లు ఖర్చుల వివరాలను చదివి వినిపిస్తుండగా రైతులు అడ్డు తగిలి విద్యుత్ పరికరాలకు రూ.17,750, ఎలక్ట్రిక్ కాంటాలు, కంప్యూటర్ రిపేరీకి రూ.21,900, ఇతర ఖర్చుల పేరిట రూ.18,104 ఖర్చు చూపి డబ్బులు తీసుకున్నారని రైతులు ఆరోపించినా అందుకు చైర్మన్, కార్యదర్శి నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో సభలో కొద్దిసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో మహాజన సభ అర్ధాంతరంగా ముగిసింది. ఎలాంటి తీర్మాణాలు చేయనందున తిరిగి సభ నిర్వహించాలని రైతులు డిమాండ్ చేశారు.

నిజాంసాగర్: పంట రుణాలకు సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న రూ. లక్ష మాఫీని విడతల వారీగా కాకుండా ఒకే సారి అమలు చేయాలని సొసైటీ పాలకవర్గం తీర్మానించింది. శుక్రవారం మండలంలోని మల్లూర్ గ్రామంలో సొసైటీ చైర్మన్ ఒంటరి కళ్యాణి అధ్యక్షతన నిర్వహించిన మహాజన సభలో ఈ మేరకు తీర్మానించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ. మనోహర్, సర్పంచ్ కాశీంసాబ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిరూరల్: రైతులకు సొసైటీల ద్వారా దీర్ఘకాలిక రుణాలు ఇవ్వాలని వెల్లుట్ల సొసైటీ మహాజన సభలో సభ్యులు కోరారు. ఆదాయ, వ్యయాలను కార్యదర్శి రాంచందర్ చదివి వినిపించారు.

మద్నూర్: రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని మద్నూర్ సహకార సంఘం చైర్మన్ శ్రీను పటేల్ తెలిపారు.

సదాశివనగర్: రుణాలు సకాలంలో చెల్లించాలని విండో చైర్మన్ కమలాకర్ రావు సూచించారు. ధర్మారావ్‌పేట్‌లో గోదాం ఏర్పాటు చేయాలని సర్పంచ్


వెల్లుట్ల సమావేశంలో సభ్యులు..

బడాల భాస్కర్‌రెడ్డి కోరారు. రైతుల నుంచి హమాలి చార్జీలను వసూలు చేయొద్దని ఎంపీటీసీ మహిపాల్ యాదవ్ సూచించారు. కార్యక్రమంలో విండో వైస్ చైర్మన్ సామల సంగవ్వ రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్‌లు బద్దం శ్రీనివాస్ రెడ్డి, బడాల భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద: రైతులందరికీ రుణాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని సొసైటీ చైర్మన్ బాలాజీ తెలిపారు. సకాలంలో రుణాలు చెల్లించి పావులా వడ్డీని వర్తింపజేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అశోక్ పటేల్, వైస్ చైర్మన్ యాదవరావు డైరెక్టర్లు పాల్గొన్నారు.


సదాశివనగర్‌లో చైర్మన్ కమలాకర్ రావు..


చిన్నకొడప్‌గల్‌లో సభ్యుల వాగ్వాదం..


బిచ్కుందలో మాట్లాడుతున్న చైర్మన్ బాలాజీ

బాన్సువాడ రూరల్: బుడిమి సొసైటీ పరిధిలోని రైతాంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సొసైటీ చైర్మన్ గంగుల గంగారాం అన్నారు. శుక్రవారం తాడ్కోల్‌లో విండో మహజన సభ నిర్వహించారు. రైతులకు సకాలంలో రుణాల మంజూరు, విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో మాజీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ ఖమ్రోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పౌరుడికి సమాన హక్కులు



రాజంపేట: ప్రతి పౌరుడికి సమాన హక్కులు ఉంటాయని తహసీల్దార్ టి.శాంత పేర్కొన్నారు. మండలంలోని ఆరేపల్లి గ్రామంలో సర్పంచ్ కొమ్ము యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో తహసీల్దార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక హక్కులు ఎంత ప్రాముఖ్యమో పౌర హక్కులు కూడా అంతే ప్రాధాన్యం అని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: సమాజంలో ప్రతి పౌరుడికి సమాన హక్కులు ఉన్నాయని సర్పంచ్ సాయిలు అన్నారు. మండలంలోని ఆజామాబాద్ గ్రామంలో పౌర హక్కుల కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

బలగం సినిమా ప్రదర్శన



తాడ్వాయి: మండలంలోని ఎర్రాపహాడ్ గ్రామంలో సిగిల్‌విండో చైర్మన్ కపిల్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాత్రి బలుగం సినిమాను ఉచితంగా ప్రదర్శించారు. కుటుంబ సభ్యుల మధ్య విలువలు, బంధాలు తదితర వాటిపై హత్తుకునేలా సినిమాలో చూపారని గ్రామస్థులు తెలిపారు.

క్లుప్తంగా

స్పీకర్‌ను విమర్శిస్తే ఊరుకోం

బాన్సువాడ: కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని విమర్శిస్తే ఊరుకోమని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అంజిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిలో బాన్సువాడ దేశంలోనే ఆదర్శంగా నిలుపుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆరోపణలు తగదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మోహన్‌నాయక్, గోపాల్‌రెడ్డి, శ్రీధర్, పాత బాలకృష్ణ, ఎజాస్, గంగాధర్, గురువినయ్, జుబేర్, వనం గంగాధర్, నర్సన్నచారి, హజరే శంకర్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

వాగు కబ్జాపై ఫిర్యాదు

బాన్సువాడ: పట్టణంలో ఉన్న పెద్ద పూలు వాగును కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు పాశం భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నీటిపారుదల శాఖ డీఈ జగదీప్‌కు వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించి కబ్జా బారి నుంచి వాగును రక్షించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కోనాల గంగారెడ్డి, శంకర్‌గౌడ్ శ్రీనివాస్ ఉన్నారు.

శభాష్ పోలీస్



తాడ్వాయి: మండల పరిధిలోని క్రిష్ణాజివాడి, చందాపూర్ గ్రామాల్లోని రహదారులపై గుంతలు ఏర్పడటంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి, ప్రమాదాలు నివారించేందుకు వీలుగా ఎస్సై ఆంజనేయులు రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చివేయించారు. రోడ్డు మరమ్మతులు చేసిన పోలీసులకు స్థానికులు అభినందనలు తెలిపారు.

17 మంది గైర్హాజర్



భిక్కనూరు: తెలంగాణ యునివర్సిటీ సౌత్ క్యాంపస్‌లో జరుగుతున్న పీజీ పరీక్ష కేంద్రాన్ని పరీక్షల నియంత్రణ అధికారి అరుణ తనిఖీ చేశారు. ద్వితీయ ఏడాది పరీక్షలో ఆరుగురు, మొదటి ఏడాది పరీక్షకు 11 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఇంచార్జి వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నశీల, ఏపీఆర్‌వో యాలాద్రి తెలిపారు.

ఫైలేరియా పరీక్షలు

లింగంపేట: మండలంలోని లింగంపల్లి(ఖుర్దు) ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు చేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హిమబిందు తెలిపారు. వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పర్య వేక్షకులు మధు, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, సునీత, రాజమణి, చంద్రకళ, హెచ్‌ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు బీమా

ఎల్లారెడ్డి: నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల బీమా పాలసీ రెన్యూవల్ కోసం పీసీసీ కార్యదర్శి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి శుక్రవారం గాంధీ భవన్‌లో ఇన్సూరెన్సు అధికారులకు రూ. 4.72 లక్షల చెక్కును అందజేశారు. కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే ప్రమాద బీమా అందుతుందని పేర్కొన్నారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన

బాన్సువాడ: పదో తరగతి పరీక్షలు 3వ తేదీ నుంచి ప్రారంభం అవుతున్న దృష్ట్యా ఎంఈవో నాగేశ్వర్‌రావు శుక్రవారం పరీక్ష కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. బాన్సువాడ, బీర్కూర్, నస్రూల్లాబాద్ మండలాల్లో 8 కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

నాగిరెడ్డిపేట: అగ్ని ప్రమాదాల నివారణపై స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఎల్లారెడ్డి అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. వంటగ్యాస్ సిలిండర్ నుంచి మంటలు చేలరేగితే వాటిని ఆర్పే తీరును గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి అగ్నిమాపక కేంద్రం అధికారి కిష్టయ్య, లీడింగ్ ఫైర్‌మెన్ నరేందర్, సిబ్బంది సంతోష్, శ్రీకాంత్, ప్రవీణ్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

జీవాలకు వ్యాక్సిన్ వేయించాలి

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని తిమ్మారెడ్డి గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశువులు, మేకలు, గొర్రెలకు ఉచితంగా వ్యాక్సిన్ వేశారు. ఏఎంసీ చైర్మెన్ నారాయణ, మున్సిపల్ చైర్మెన్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జీవాలకు వ్యాక్సిన్ వేచించాలని సూచించారు. సర్పంచ్ మహ్మద్ అబ్దుల్ అలీ, జెడ్పీటీసీ ఉషాగౌడ్, సొసైటీ చైర్మెన్ నర్సింలు, పశుసంవర్ధక శాఖ ఏడీ సుభాష్, డాక్టర్ అర్చన తదితరులు పాల్గొన్నారు.

రసవత్తరంగా కుస్తీ పోటీలు


రాములగుట్ట వద్ద పోటీలో మల్లయోధులు


మెంగారంలో తలపడుతూ..

నస్రుల్లాబాద్: మండలంలోని నాచుపల్లి రాముల గుట్ట వద్ద నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా సాగాయి. విజయం సాధించిన వారికి ఆలయ కమిటీ సభ్యులు సాయిలు, రాము బహుమతులు అందజేశారు.

లింగంపేట: మండలంలోని మెంగారం గ్రామంలో నిర్వహించిన కుస్తీ పోటీలు హోరాహోరీగా సాగాయి. పోటీలను తిలకించేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేష్, ఉపసర్పంచ్ బాలసాయిలు పాల్గొన్నారు.

నిజాంసాగర్: మండలంలోని అచ్చంపేటలో కుస్తీ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన మల్లయోధులకు గ్రామ పెద్దలు సత్యనారాయణ, బలరాం, శ్రీనివాస్, రమేష్‌కుమార్, ఎల్లయ్య బహుమతులు అందజేశారు.


అచ్చంపేటలో బహుమతి అందుకుంటూ..

ఆస్పత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ పనులు పరిశీలన


ఆస్పత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ పనులు పరిశీలిస్తున్న జెడ్పీటీసీ తిర్మల్‌గౌడ్

దోమకొండ: మండల కేంద్రంలోని 30 పడకల ఆస్పత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ పనులను శుక్రవారం జెడ్పీటీసీ సభ్యుడు తీగల తిర్మల్‌గౌడ్ పరిశీలించారు. పనుల పురోగతిపై ఆయన అక్కడి నుంచే ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు ఫోన్‌లో వివరించారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ప్లాంట్ వల్ల దోమకొండ, బీబీపేట, మాచారెడ్డి, భిక్కనూరు మండలాలకు చెందిన ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆయన వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ సంగీత్‌కుమార్, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్ ఉన్నారు.

ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల నమోదు

ఎల్లారెడ్డి: మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో బీజేపీ, బీజేవైఎం నాయకులు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఈపథకం ద్వారా కార్డు పొందినవారు రూ. 5 లక్షల వరకు వైద్యం చేయించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో రెండవ వార్డు కౌన్సిలర్ మహేశ్వరి, బీజేవైఎం నాయకులు నరేష్ పాల్గొన్నారు.

కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో కేంద్రం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ ఉచిత నమోదు కేంద్రాన్ని బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి పరిశీలించారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారు పథకం కోసం ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు విపుల్‌జైన్, ఆకుల భరత్, కాసర్ల రాజలింగం, చిన్నోల్ల రజనీకాంత్, నాగల్ల స్వామి పాల్గొన్నారు.


దేవునిపల్లిలో మాట్లాడుతున్న వెంకటరమణారెడ్డి

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సదాశివనగర్: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై సాగర్ సూచించారు. శనివారం పద్మాజివాడి చౌరస్తాలో ప్రజలకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంక్, ఏటీఎం వివరాలు అడిగితే చెప్పొద్దని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మడిపెద్ది కవిత, హెడ్‌కానిస్టేబుల్ సాయిలు, సిబ్బంది పాల్గొన్నారు.


పద్మాజివాడిలో మాట్లాడుతున్న ఏఎస్సై సాగర్

చిరుధాన్యాలతోనే ఆరోగ్యం


బాన్సువాడలో వంటలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ గంగాధర్, జెడ్పీటీసీ పద్మ

బాన్సువాడ: చిరు ధాన్యాలతో కూడిన పోషకాహారం తీసుకుంటే గర్భిణులు ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ అన్నారు. పట్టణంలోని మినీ స్టేడియంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషక పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ ఆస్పత్రిలో దేశంలోనే బాన్సువాడ ఆస్పత్రికి అవార్డు దక్కిందంటే అది కేవలం స్పీకర్ పోచారం


నస్రుల్లాబాద్‌లో మాట్లాడుతున్న వాణి

శ్రీనివాస్‌రెడ్డి కృషే అన్నారు. జెడ్పీటీసీ పద్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వరాజ్య లక్ష్మీ పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్: చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి గర్భిణులకు సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జొన్న రొట్టెలు, రాగి అంబలి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ మెంబర్ మాజీద్ ఖాన్, వైస్ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీవో సుబ్రమణ్యం, సర్పంచ్ అరిగె సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం

బాన్సువాడ రూరల్: ప్రధాని నరేంద్రమోదీ తీసుకుంటున్న చర్యలతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతోందని యూత్ కాంగ్రెస్ బాన్సువాడ సెగ్మెంట్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం రాత్రి యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాగడాలతో ర్యాలీ నిర్వహించారు. తాడ్కోల్ చౌరస్తా నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు సాగిన కాగడాల ప్రదర్శనలో నాయకులు కాసుల రోహిత్, దొంతురాం కాశీరాం, కృష్ణారెడ్డి, కార్తిక్, శ్రీకాంత్,మన్సూర్, మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


కాగడాలతో యూత్ కాంగ్రెస్ నాయకులు

ఆధ్యాత్మికం

■ కనుల పండువగా పెద్దమ్మ కల్యాణం



భిక్కనూరు: మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయ 24వ వార్షికోత్సవ ఉత్సవాలు శుక్రవారం నిర్వహించిన కల్యాణోత్సవంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు,వొడిబియ్యం సమర్పించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ఎంపీపీ గాలిరెడ్డి, జెడ్పీటీసీ పద్మనాగభూషణంగౌడ్, సర్పంచ్ తున్కి వేణు, ఆత్మకమిటీ చైర్మన్ నర్సింహరెడ్డి,ముదిరాజు సంఘం అధ్యక్షుడు బండి రాములు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంద రమేష్ పాల్గొన్నారు.

సరంపల్లిలో..

కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని సరంపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నవ దుర్గ పెద్దమ్మ దేవి 20వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పెద్దమ్మ, పెద్దిరాజుల కల్యాణోత్సవానికి కామారెడ్డి అసెంబ్లీ ఇంచార్జి కాటిపల్లి వెంకటరమణరెడ్డి హాజరయ్యారు.

■ అంగరంగ వైభవంగా రథోత్సవం

లింగంపేట: మండల కేంద్రంలోని రామాలయం వద్ద శుక్రవారం రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథాన్ని అలంకరించి ఆలయం



చుట్టూ ప్రదర్శించారు. కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు.

■ మత్తడి పోచమ్మ ఉత్సవాలు



నిజాంసాగర్: మండలంలోని నర్వ, బూర్గుల్ గ్రామాల్లో శుక్రవారం మత్తడి పోచమ్మ ఉత్సవాల సందర్భంగా ఎడ్ల బండ్ల ప్రదర్శన చేపట్టారు. అనంతరం బోనాలు అమ్మవారికి సమర్పించారు.

■ భవానిపేటలో జడకొప్పు



లింగంపేట: మండలంలోని భవానిపేట గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా జడకొప్పు అల్లారు. పలువురు కళాకారులు కార్యక్రమంలో పాల్గొని భక్తి పాటలు ఆలపించారు.

■ ఎడ్ల బండ్ల ప్రదర్శన

ఎల్లారెడ్డిరూరల్: శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డి పట్టణంలోని రామాలయం వద్ద, బిక్కనూర్ గ్రామంలో పెద్దమ్మ ఆలయంలో ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు.

■ సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు



ఎల్లారెడ్డిరూరల్: పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే కావడంతో ఈస్టర్ వేడుకల్లో భాగంగా చర్చిలో ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించినట్లు పాస్టర్ జోసెఫ్ కిషోర్ తెలిపారు.

■ అల్మాజీపూర్‌లో బోనాల పండగ



ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని అల్మాజీపూర్‌లో ముత్యాల పోచమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్లకు బోనాలను సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ ఏడాది పంటలు పుష్కలంగా పండాలని వేడుకున్నారు.

■ రామాలయంలో లక్ష పుష్పార్చన

కామారెడ్డి అర్బన్: శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా బాణాపూర్ రామాలయంలో లక్ష పుష్పార్చన చేశారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఆరోగ్య తెలంగాణకు కృషి

బాన్సువాడ రూరల్: సీఎం కేసీఆర్ పేద ప్రజల కంటి సమస్యలను దూరం చేసేందుకు కంటి వెలుగు, మహిళలు సంపూర్ణ ఆరోగ్యం కోసం ఆరోగ్య మహిళ వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని రైతుబంధు జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం తాడ్కోల్ గ్రామంలో సర్పంచ్ రాజమణి, జెడ్పీటీసీ పద్మారెడ్డి, ఎంపీపీ నీరాజారెడ్డిలతో కలిసి కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు.

చెరువు తూము వద్ద చెత్త తొలగింపు

ఎల్లారెడ్డి: పట్టణంలోని పెద్ద చెరువు తూము వద్ద పేరుకుపోయిన చెత్తను స్థానిక రైతులు తొలగించారు. అధికారులు స్పందించి పంటలకు సాగు నీరు అందేలా చర్యలను తీసుకోవాలని కోరారు.

దుస్తుల పంపిణీ

కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి ఉన్నత పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు గ్రామానికి చెందిన కాసర్ల రవీందర్ దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కాసర్ల గోదావరి స్వామి, పోలీస్ కృష్ణాజీరావు, హెచ్‌ఎం గంగాకిషన్, ఉపాధ్యాయులు చిందం సాయిలు, శ్రీశైలం, ఇస్రోజీవాడి బాలకిషన్, వడ్ల రమణ పాల్గొన్నారు.

ఇంటింట పన్ను వసూలు

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని వెల్లుట్ల గ్రామంలో శుక్రవారం పంచాయతీ సిబ్బంది ఇంటింట తిరిగి పన్నులు వసూలు చేశారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు కృష్ణ, చరణ్ పాల్గొన్నారు.

అండగా ఉంటాం

సదాశివనగర్: మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డికి చెందిన వెంకటరాములు ఇటీవల గుండె పోటుతో మృతి చెందడంతో ఎమ్మెల్యే జాజాల సురేందర్ శుక్రవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఏ ఇబ్బంది వచ్చినా అండగా ఉంటామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఆయన వెంట జెడ్పీటీసీ కమిలి నర్సింలు, ఎంపీటీసీలు సంకరి లక్ష్మి రాజలింగం తదితరులు ఉన్నారు.


పనులు ప్రారంభం

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని కొక్కొండ పంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం కార్యదర్శి సవిత భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.

ఎల్‌వోసీ అందజేత

సదాశివనగర్: మండలంలోని అమర్లబండ గ్రామానికి చెందిన రమేశ్‌రావు చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ పథకం నుంచి రూ. 2.50 లక్షల విలువ చేసే ఎల్‌వోసీని జెడ్పీటీసీ కమిలి నర్సింలు ఎల్‌వోసీ అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ బీరయ్య, ఉప సర్పంచ్ వంకాయల రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు హాల్ టిక్కెట్లు పంపిణీ



బాన్సువాడ రూరల్: పదో తరగతి విద్యార్థులకు కోనాపూర్ జెడ్పీ హైస్కూల్‌లో సర్పంచ్ వెంకట రమణారావు హాల్ టిక్కెట్లు పంపిణీ చేశారు. పరీక్షలనే భయం వీడాలన్నారు. ఎస్ఎంసీ చైర్మన్ ఈశ్వర్‌గౌడ్, హెచ్‌ఎం చారి పాల్గొన్నారు.